శ్రీరస్తు.

శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః.

శ్రీ కృష్ణ లీ లా నా ట క ము.

ఇది

గుంటూరు జిల్లా వంగవోలు తాలూకాలో చేరిన

అమ్మనబ్రోలు గ్రామవాస్తవ్యులును కమ్మవంశజులునగు.

నాగినేని వేంకటకవిగారిచే

రచియింపబడి


దుగ్గిరాల

ప్రబోధినీ ముద్రాక్షరశాలయందు
వ. నిరంజన శాస్త్రిగారిచే ముద్రింపబడినది.

దీని వెల రు 0-14-0

1914

ప్రథమ ముద్రణము 500 ప్రతులు.



నాగినేని వేంకటప్పయ్య.

ఈ నాటకమునందు వచ్చుపాత్రములు.

(o)

జయవిజయులు.	ప్రారంభమున వచ్చు స్నేహితులు.
కంసుడు.	మధురాపురి రాజు.
వేశ్యలు.	వివాహము లేక నేరాజుకొల్వునను నటించు స్త్రీలు
దేవకి.	కంసుని తోడబుట్టువు.
వసుదేవుడు	దేవకీదేవి భర్త.
మంత్రిపుంగవుడు.	కంసుని మంత్రులలో శ్రేష్ఠుడు.
నారదుడు.	కలహామే భోజనముగాగలవాడు
భటుడు.	కంసుని సేవకుడు.
యోగమాయ.	యశోదకు బుట్టిన మాయకన్య
నందుడు.	యాదవవంశాధిపుడు.
యశోద.	నందుని భార్య.
వృద్ధనందుడు.	వాక యాదవవృద్ధుడు.
పూతన	కంసుని పంపున వచ్చిన రాక్షసి

వనరుహపాణి సుదతి వారిజాక్షి మధురవాణి మదిరాక్షి మందగమన మీనాక్షి వృద్ధగోపిక	గోపికాస్త్రీలు యింకాకొందరుగోపికలు సందర్భానుసారముగావచ్చెదరు.
నలకూబరుడు మణిగ్రీవుడు	వీరిరువురు కుబేరునిపుత్రులు
గంగులు సోమన్న నాగులు పోలురాజు	వీరునలువ్వురు యాదవులు
గోపాలకులు	పశువులనుగాచు గొల్లపిల్లకాయలు
కాళింగుడు	వొకమహాసర్పరూపుడు
నాగాంగనలు	కాళింగునిభార్యలు
బ్రహ్మదేవుడు	నాలుగు ముఖములుగలవాడున్ను జగములు సృజించువాడును.
అక్రూరుడు	కంసుడు పంపునవచ్చినహరిభక్తుడు
పోలుడు పోలి	చాకలిదంపతులు

చాణూరుడు ముష్టికుడు	కంసుని దాపునయుండు మల్లులు
ఉగ్రసేనుడు	కంసుని తండ్రి

యింకా నందర్భాను సారముగా కొన్ని పాత్రలు రావచ్చును.



శుద్ధపత్రిక.

పుట	తప్పు	ఒప్పు
14.	వసు దేవులకు	వసుదేవులకు
15.	యాత్రాప్రొద్దమేమొ	యాత్రా ప్తమేమొ
20.	విడుతుం	విదువుము
30.	పెంయానసుందుకు	పెంయానసుందుకు
31.	ఒరంజ	భరంబు
43.	మసుసు	మసుటు
46.	బాలుపతడన	బాలుడితవని
53.	యాత్రసాఅముల్	యాత్రసాలముల్
58.	మన్రాణ	మన్రాణ
60,	రనమునదే	శనమునకదె
61.	మోవిగ	మోవిగ
65.	రొముదుటగ	రొముదుటగ్
68.	విరుదస్తను	లిరుదన్తను
74.	లాజాపింపుము	లాక్షాపింపుము
76.	బుచ్చిబుచ్చియుంటి	బుచ్చిబుచ్చియుంటే
81.	నేసూటికి	నేసూటికి
84.	లుపాత్కులగు	కలుపాత్కులగు
85.	రపికుడితడె	రసికుడితడె
65.	గానమేరికి పారతివ్వుముపువ్వబోటి	[illegible]

శ్రీరస్తు.

శుభమస్తు

అవిఘ్నమస్తు

శ్రీకృష్ణాయనమః



శ్రీకృష్ణలీలానాటకము.

ఇష్టదేవతాప్రార్థనము.

కవివంశావళి

కం. శ్రీరమణీ గుణశ్రేణీ సాంద్రా
శ్సారస బంధురవిలాస సత్య-వినుత మం
దానాధిక్య కృపాకర
నీరధిగంభీర జనని విభపురవాసా

కం. శ్రీరమణా నగనుందర
నారసభవ పూజితాంఘ్రి సరసిజ యుఘసం

ప్రస్తావన.

శ్రీరణ భక్తజనావన
కోరికలొసంగుటకు నిన్ను గోరిభజింతుగా

విఘ్నేశ్వర స్తుతి.

తే. గీ. విఘ్నరాజాధిపా నిన్న విఘ్నమునకు
మానసంబున నర్చించి మరిదలంతు
పార్వతీపుత్ర నిను మది భజనజేసి
వ్రాయు పుస్తకములిల జిరాయువులగుగా

తే. గీ. బ్రహ్మదేవుని సద్భక్తి బ్రస్తుతించి
యర్ధనారీశ్వరుని మహా శ్రద్ధదలచి
భూరిశుభద నవగ్రహ పూజజేసి
యంజనీదేవిపుత్రుని యభినుతించి

దేవీత్రయం స్తుతి

కం. హరిప్రియురాలవు శ్రీవిగా
హరు ప్రియురాలైనయట్టి యార్యాదేవిగా
సరసిజభవునతి వాణిగా
చిరధన సుఖవిద్యలొసగ సేవింతు మదిగా

సీ. వాల్మీకి నన్నయ వరకవీంద్రులగొని
యాది శుకవులను గర్ణమొనర్చి
చెప్పెద మద్వంశ మొప్పిదంబుగ కమ్మ
కులవార్ధి జైవాతృకుండు నాగి
సేనివంశజుడు సన్యాసియుడు రమ
ణయ్య పిచ్చమయను నాతియందు

సూన్వృరతనయుల ముదమొప్పగనె కృష్ణ,
వెంకటునరసింహా వినుతరామ,

యాభిధానులయం దగ్రజాభిరాము.
డైన కృష్ణయ లింగమ్మయందు నన్ను
గాంచె శ్రీ హరిభక్తుని గానప్రియుని.
వెంకటాఖ్య కవీంద్రుని వినయమతిని.

వ. యేను సంతోషాంతరంగుండనై

కం. సుందరునకు సంగీతా
నందునకు యశోద కూర్మినందనునకు గో
విందున కమ్మనబోల్పుర
మందిరనిలయునకు దైత్య మదహారునకున్

వ. అంకితంబుగ నేరచింపంబూనిన నవనాటకంబగు. శ్రీకృష్ణలీ లా నాటకంబునకు కథాక్రమం బెట్టిదనిన.

శౌనకాది మహర్షులకు సకల శృతిశర్మజ్ఞు డగు సూతుండు చె ప్పినవిధంబున.

ప్లవంగనామ సంవత్సర శ్రావణ౨౧.

1917 సంవత్సరం అక్టోబరు తేది రచియించినది.

ప్రస్తావన

సూత్ర=దర్వు=బేహాగ్=ఆది.

శ్రీ. యం. మ. వ. భో. ల్పుర. పాల. తో యజాక్ష. కాయజజనక. మా ముందున మీ. దయగనుగొను మో ॥శ్రీ॥ గానలోల కాంచనచేల కరుణాలవాల. గావనమ్మ ॥శ్రీయం॥

సూత్రధారి ప్రవేశించుచున్నాడు.

ఉ. శ్రీరమణీమణీ హృదయ జీవనజాప్తుడు ఘోరపాప సం
హారుడు నీరజాక్షుడు మహాత్ముడు దీనదయాపరుండున
ద్వారక రక్షణుండు మధువైరియు కృష్ణుడు నిర్జరార్చితుం
డీరమణీయసభ్యులకు నెల్లసుఖంబులొసంగు సత్కృపన్

[అని వెళ్లుచున్నాడు]

(జయవిజయులు ప్రవేశించుచున్నారు)

జయు—విజయా యీవేళ నీజనులు సామ్మోసంగి తాకితపుముక్కలుగొనుక్కొని యొకరివెంట నొకరు మన నాటకపు పందిరిలోనకు వచ్చుచున్నవారు కారణంబెయ్యది

విజయు—మిత్రమా! నీకెరుంగదా? తారాచంద్రవిలాస, శ్రీకంఠమోహినీవిలాస, శ్రీకృష్ణరాయబార, సత్యహరిశ్చంద్ర, శ్రీరామజనన శ్రీరామలీల, శృంగార వృషాకల్యాణ, సారంగధర, యిత్యాదినాటకములు రచించినవారును, చెన్నకేశవశతక విరచితుండును కమ్మవంశజులును అమ్మనబ్రోలుగ్రామనివాసులును నాగినేని క్రిష్ణయ్యచౌదరిగారి పుత్రుండును నగు వేంకటకవిగారిచే నూతనముగ వ్రాయబడిన శ్రీకృష్ణలీలా నాటకమును నేడీ యాంధ్ర నాటక సమాజమువారిచే ఈరాత్రినాడునట్లు ప్రకటించినందున కనులవేడుకగా జూడవచ్చుచున్నవారు

జయ—శ్రీకృష్ణు లీలానాటక మంత జూడదగినది వినదగినదియా?

విజయ—అవును. జయా! సర్వజయుండగు మృత్యుంజయునకైన శ్రీకృష్ణునిమహాత్మ్యంబు వర్ణింప నలవియగునా? యా కృష్ణభగవానులు నర్జునున కేమి బోధించినాడనగా,

" శ్లో. అహమాత్మా గుడాకేశా
సర్వ భూతాశ యస్థితః
అహమాదిశ్చ మధ్యంచ
భూతానామంత యేవచ "

ఓయి గుడాకేశుడా! యేను సమస్త వస్తువులయొక్కయు హృదయమునందున్న యాత్మను నేను సమస్తవస్తువులకును ఆదియు మధ్యయు ను అంతమునైయున్నాను అని బోధించెనుగాన యట్టి యాదిమధ్యాంతమయుండైన సర్వేశ్వరుండగు శ్రీకృష్ణుని చారితంబుకన్న వినదగినదియు జూడదగినదియు నింకనేమున్నది.

భగవద్గీత (అ ౧౩=౭=౧౭) చెప్పినటువంటి

" శ్లో. జ్యోతిషామపి తజ్జ్యోతి
స్తమసః పర ముచ్యతే
జ్ఞానం జ్ఞేయం జ్ఞాన గమ్యం
హృది సర్వస్య విష్ఠితమ్ "

అదియె జ్ఞానము అది తేజస్సునకు తేజస్సు. అజ్ఞానాంధకారంబున కావలనుండునదియు తెలియదగినదియు జ్ఞానముచే బొందదగినదియు సర్వ స్థావర జంగమాంతర్భూతంబయి ప్రకాశించునదియు

జయ—మన యజ్ఞానాంధకారంబునకు కారణంబెయ్యది?

విజయు——త్రిగుణములయొక్క విలాసమే మాయావరణము యేదిమాత్రతో మనస్సో ప్రపంచస్థితిలయంబుల కాధారం బెయ్యదియో నేది కావల నేదియు లేదో నట్టిదానిని తెలియకుండుటయే.

జయు——నీవు బోధించినదానిని తెలియు టెట్లు?

విజయు——ఆత్మను యాచ్ఛాదించుచున్న యావరణములను వేరుచేయుట ప్రకృతియే నిన్ని కర్మలను జేయుచున్నదిగాన యాత్మకర్తగాదని గుర్తెరుంగుట

జయు——సమస్తమనుగు నొక్కటేగదా యాత్మ

విజయు——అవును మహాత్ముని యాత్మయు పాపునియాత్మయు నొకటే యిట్టియుపదేశమం దభిప్రాయమేమి యనగా

శ్లో. ద్యూతంఛలయతామస్మి
తేజస్తేజస్వినా మహమ్.

నేను మోసపుచ్చువారిలో జూదరిగానున్నాను తేజస్సులో తేజస్సుగానున్నాను అనగా యిందలి భావమును గ్రహింపగలవారిజ్ఞాన సంపూర్ణతకు ప్రతిదానియొక్క యనుభవము యావశ్యకమని తెలుపుచున్నయది సర్వం విష్ణుమయం జగతు (గాన జగన్మయుండగు కృష్ణుని బోధవచనంబుచే కాల మతిక్రమించుట కీసభికు లోర్వకున్నవారు గాన శ్రీకృష్ణునిలీల నాటకరూపమున ప్రదర్శించు యీయాంధ్రనాటక సమాజము వారికి సహాయముగా లోపలకుబోవుదమురమ్ము

(అని యిరువురు వెళ్లుచున్నారు)

శ్రీకృష్ణలీలా నాటకము.

ప్రథమాంకము.

రంగము, మహల్.

కంసుని కోర్టు.

కంసుడు కొల్వుదీరియున్న ప్రథమమంత్రి ప్రవేశించుచు
కూర్చొనుచున్నాడు.

(దేవకీ వసుదేవులొక్క వైపున కూర్చునియున్నారు)

[వేశ్యలు ప్రవేశించుచున్నారు]

వేశ్య=దర్వు-ఇంగ్లీషు స్వరం=త్రిశగతి

గానలోల గుణగుణసదా రాజా గాననీకు సముదు లేడుగదా గావవో కంసనరవరా బోరిహా నీవెగాచె నిఖిల జనవరా ॥గాన॥

2 దర్వు=బేహాగ్=త్రిశ్రగతి

మనుజపతీ విమలమతీ వినుమిగానముహాయి ఘనచరితే గనుగ ఖీర వనజనయనలమునుఖీర మనవిగై కొనుము మై వాంచిత ఫలదాయి ॥మను॥

(అని వందనమిడి వెళ్లుచున్నారు)

3 వేశ్యలుపాట=ఝంఝూటి=ఆదితాళం.

రాజరాజ మిహిరతేజ రాజముఖభా సమహితాజ రాజిత మ
ణిభూషా మహీశా రణవిజయ విలాసా ॥రాజ॥ శూరవర గం భీరవి
లాస భూరివిక్రమ మధుర నిభాష పారకరవాలా ధరాకర శాత్రవ
భయశీల ॥రాజ॥

(అని వందనమిడి వెళ్లుచున్నారు)

కంసు—మంత్రిపుంగవా

మంత్రి—యేమి కంసమహారాజా!

కంసు—శ్రీమద్రాజాధిరాజ శౌర్య స్థైర్య పరాక్రమోద్దండ విభవ మదాంధకార ప్రచండ మార్తాండోద్యానసమాన సమానుండనగు నాకు నేఁడట సకల ద్వీపాంతరాధిపులు తప్పక కప్పంబులు గట్టుచుండ నే బల్లిదుండనై ముల్లోకంబు లల్లలాడు శౌర్యంబున మధురానగరంబున నిరంకుశప్రచారధర్మంబున భూపాలనంబు జేయుచుండి నేడు యదువృష్ణి భోజ మరుద శాస్త్ర కుకురాంధక ప్రముఖులగు మదీయ జ్ఞాతిజనేష్టంబుగా ప్రతిష్ఠగాంచిన మత్ప్రధానుండును శూరసేనుని పుత్రుండునగు వసుదేవునకు మత్సోదరియగు దేవకినొసంగి వివాహమహోత్సవంబు గావించి ధన్యుండనైతి నిక వధూవరులను గృహప్రవేశము సేయుదమను.

మంత్రి—చిత్తము కంసమహారాజా! వేయి నెనమన్నూటరథంబులును ఐన్నూరుగజంబులును దశసహస్ర జవన హయంబులును ద్విశతీ దాసీజనంబులను యరణంబుగా భవదీయసోదరికొసంగి సత్కీర్తినొందితిరి యిందునకనుకొందిగా సకలవిద్వజ్జనంబులు వినుతింప దేవకీవసుదేవులను యుతదంబున నిడుకొని నీవు నాగలనుండి

తేరుగడవుచు గృహప్రవేశము సేయుటయె మామనంబులగోరు సంతోషకరము.

కంసు——అలాగే సేయువాడను.

(అని సారథింగని)

దర్వు=మలయమారుత రాగం=పూర్వికల్యాణి= రూపక తాళం

రథము దెమ్ము సారథీ రాజితమణిమయమగుమన ॥రథ॥ సుదినమీ వేళను మా సోదరి నీకా వసుదేవుని కుదురుగ రథమున నిడుకొని గృహప్రవేశము జేసెద ॥రథ॥

సారథి——యిదో రథంబు దెచ్చితి వేంచేయుడి కంసమహారాజా!

కంసు——(దేవకీ వసుదేవులం గని) దేవకీ వసుదేవులారా! యీరథం బెక్కుడి?

(అనినవిని దేవకీ వసుదేవులు రథమెక్కినారు)

[నాగ లెక్కి కంసుడు తోలుచున్నాడు.]

(కనుపడకుండా) ఆకాశవాణి

ఓకంసా! భోజకుల వతంసా! నీభగిని మెచ్చుకొనన నిచ్చగించి మిట్టిపడుచు మీదవచ్చు కీడెరుంగక రథంబు గడుపుచున్నవాడవు. యీ బింబోష్ఠి యష్టమగర్భంబు నిన్ను స్పష్టముగా రూపుమాపునని తెలుసుకొనుము.

(అనవిని కంసుండు దిగ్గున రథంబుదిగ్గి పైచూపున తనలో)

కంసు=దర్వు=సురటరాగం=ఆది

ఆహా యెంతటివింతా యీయాకాశవాణి యిట్లాడదాగనిక ॥దాహా॥ యీవాసేయ యుల్లముఝల్లనియెను ప్రోహాణబోదు నాబుద్ధికేమిదోచ ॥దాహా॥

కం. బయలాడుమాటలకు మది
భయమొందగదా యిదేమి పాపంబో యీ
భయమెట్లుదీరు దేవకి
నియడంచిన భయమడంగు నేనటు సేతున్

(అని దేవకింగని కోపముతో)

ఓ దేవకీ యిటురమ్ము నిన్నంతంబునొందించిన నాకేభయంబు లేదు.

(అని దేవకీకొప్పుంబట్టి క్రిందకులాగి కరవాలంబున వధింపబోవనప్పుడు)

(తప్పున వసుదేవుండడ్డముజని కంసుంగని)

యేమి యీయన్యాయము? (అని)

వసు=దర్వు=సురటి.

నిదానింపుమో నిదానింపుమో సదయకంసరాజా బెదరియున్న బల్కులే నిజమని యీ బేలనుజంపుట తాళుముతాళుము యాతురమేలనా ॥నిదా॥ అన్నవు నీచెల్లెలిపై ప్రేమగ నాదరించుట మాని యిటు మన్నిగొనగజూని వేగజనుచున్నావికి దీని మన్నించుము మన్నించుము రాజ ॥నిదా॥ పుణ్యాత్ముడవని నిను లోకంబులు బాగడుచుండున య్యా నీపుణ్యము వినుమయ్యా యీ జోటినిజంపుట న్యాయముగాదిటు సేయుటమానుము ॥నిదా॥

సీ. స్త్రీహత్య శిశుహత్య గోహత్య మొదలివి
పాతకంబులుగాని పాడిగావు
దారాసుతాదులు ధనములీసుఖములు
చెడునవిగాని శాశ్వతముగావు
కర్మరూపంబైన కాయంబు శిథిలమౌ
గాని యాత్మనశించి పోనివాడు

భోజరాజవు యశోభూషణుండవు జీవ
హింస దోషంబని యెఱుగుదీవు

యన్ని దెలిసినవాడవు యన్నవయ్యా
చెల్లెలికి మంచితోడవులు చీరలిచ్చి
యాదరింతురుగాని యీ యబలనిట్లు
జంపగను దెంపు సేతురే జనవరేణ్యా.

కంసు — నీవెన్ని నయోక్తులు జెప్పినను దేవకిని వధింపక నాభయంబుదీరదు. నీవడ్డంబు లెమ్ము.

వను = దరువు = ఆరభిరాగం = ఆది

యింతసాహసము తగునా యెంతపనిబూనితి ॥వింత॥ యింతుల జెరిగొనుట పాతకంబని యెరుగవె నీమనమందు యీపంతంబున కేమందు యీవింతగల జగమందు అంతుగానరాని బంధుల బలుకుల కింతకడలి శాంతమింత లేకను గొంతుమీద కత్తిబెట్టి చెలియలి గోయదాయ న్యాయమగునె భళిసీ ॥వింత॥ ఆదరించుమని వేడుకొన్ననీ కసనైనను దయరాదా యీదీనురాలపైవాదా యీఖేదనముగదగమె ధా సోదరిపై సోదరుండు లిసమ ర్యాద క్రోధమున జూపదగునె యోమేదినీశ చేతు లెత్తిమొక్కిన మిగుల తెగువ తగునె భగినిదునుమగ ॥యింత॥

తే.గీ. ఆర్తులెడదయలేనిది యదిమనంబె
యాత్మరక్షణసేయని దది యశంబె
యర్థులకు భిక్షమిడకున్న నదిగుణంబె
యాడవారిని జంపుట యది ఘనంబె

కంసు — జంపదలంచిన నాకైన నేమి యిపుడు

రాగ॥ దర్బా. నాదనామక్రియ. ఆది.

మనసానారాయణాకవహో॥ భూరిదయానిధే ధారుణిశ్రితపతే సూ
రిజగన్నుతా వారిజలోచన ॥మన॥ కమలాభ్రరూపా కమలామనోహర
కమలాసనార్చితా విమలావతార ॥మన॥

(కంసుడు ప్రవేశించుచున్నాడు.

కంసు—వందనము నారదమునీంద్రా

నార—వ. నీవందనము గొందనము తదుపరి జేసెదవుగాని కంసాది పాపాత్ములవధించుటకు భూలోకంబున దేవకీదేవి గర్భంబున జన్మించబోవుచున్నానని విష్ణుదేవుండు వైకుంఠములో దేవతులకు చెప్పుచున్నాడు. గాన నేవిని నీకుం జెప్పవచ్చితి నీజాగ్రతలో నీవుండుము. యేనుజనుచున్నాను.

(అని నారదుడు వెళ్లుచున్నాడు)

కంసు—(తనలో) ఆహా యేమిది ఆకాశవాణిపల్కులు నారదవచనంబులు సమమైనవే యికనేమియాలోచన (అని సేవకునింబిలిచి) ఒరే సేవకా తత్క్షణంబునే దేవకీవసుదేవులను కారాగృహమునందు పాదబంధములువేశి పెట్టుము పొమ్ము

సేవ—చిత్తమాలాగే చేసెదను. (అనివినికంసుడు వెళ్ళుచున్నాడు. దేవకీవసుదేవులుప్రవేశించుచున్నారు.)

సేవ— ఓ దేవకీవసుదేవులారా కంసరాజు మిమ్ములపాదబంధములువేశి కారాగృహంనందుంచమని సెలవిచ్చినవారు పొదండి (అని దేవకీవసుదేవులకు సంకిళ్ళు వేశి కారాగృహమునందుంచినాడు)

రంగము.

శరసాల

వసుదేవు॥ దర్వు శహానరాగం రూపకం.

యేపాప మెరుగామొ యీపాపమేమొ మా ప్రార్థన వినవో దేవ మా ప్రాప్తమేమొ ॥యేపా॥ అశరీరవాణిపల్కు లనునమ్మి కంసుడిటు క్రూరయింపగా జేసె గిరిజాధినాధనుత ॥యేపా॥

(అనుచున్న దేవకీవసుదేవులలోపలకనిచి తల్పులువేయుచున్నాడు.)

తెరలోధ్వని

విష్ణు—యోగమాయా

యోగ—యేమివిష్ణుదేవా

విష్ణు—నీవుమధురానగరంబునందు నా తేజంబగు దేవకీగర్భముదించి నందగోకులమందు రోహిణిగర్భంబున జొన్పుము నీవుయశోదకుం బుట్టుము నేనుదేవకీ గర్భంబునజన్మించబోవుచున్నాను

యోగ— చిత్తమాలాగే జేసితి రోహిణికి బలరాముడు బుట్టినవాడు నేనుయశోదకుబుట్టబోవుచున్నాను

(భటుడు కంసుడు ప్రవేశించుచున్నాడు)

భటు—వో కంసమహారాజా దేవకీదేవికి యేడవదిగర్భముపోయినది.

కంసు—కం॥ మంచిదిదేవకిపుత్రుల
నెంచియునాగ్గరనుజంపి యేడవగర్భం

జెంచగ భిన్నరిబయ్యోను
గాంచుడి మెనిమిద వకడుత్ర కడుజాగ్రతగ

భటు— చిత్తమాలాగే రాజా

(శరసాలలో వ్రున్న దేవకిని గాంచితనలో)

కంసు— తే. గీ. చూపులకు బయనై నది సువతి గర్భ
మందు హరి జొచ్చె గాబోలు ముందు నిపుడు
నిట్టి వింతయు గాన్పించదేమి గాని
యెపుడు బుట్టినదృంతు నే నవుడు జొచ్చి

వ. అహా యదో హరిశబ్దము వినబడుచున్న దే

(అని భ్రమపడి వెళ్ళుచున్నాడు.)

దేవకి (తనలో)

తే. గీ. భూతిపై బుద్ధి బోడనెను బొజ్జలోను
గదలసాగను పిండంబు కడురయంబు
దేవతలు నాకు దెల్పిన దివ్యశోభ
నాంగుడిందున జొచ్చె నో యతిశయముగా

దర్వు=బిళహరి=ఆది.

అబ్బబ్బ నొప్పులెత్తెను నే నిబ్బరించజాలను యబ్బురమైన నొ
వ్వారు యిత్తు డాదరించువారలు ॥అబ్బ॥

(అని దేవకి నీళ్లాడినయది.)

(కావలియున్న భటులు మహానిద్ర బోతూ యున్నారు)

(వసుదేవుడు జూచి తనలో)

శేషు—ఆహా! యేమి యీబాలుని ముఖారవింద సుందరంబు నలుమొగంబులుగల జలజాసనుఁగన్న వారిజనాభుండుగాకోలు గాకున్న నీసౌందర్యంబుండునా!

(అని చేతుల ముకుళించి)

తే. గీ. దేవదేవ మహాత్మ యో దివ్యరూప
శరణు శరణు మహాదేవ పరమపురుష.
కరుణరత్నాకరా మమ్ము గావుగావు
భూరిసర్వ జగన్మయా బ్రోవుబ్రోవు.

కృష్ణు—వ. (దేవకీ వసుదేవులతో) అమ్మా! నీవు మున్ను స్వాయంభువ మన్వంతరమున బృశ్నియను మహాపతివ్రతవు. వసుదేవుండు సుతపుండను ప్రజాపతి మీరిరువురను సృష్టికాలంబున జితేంద్రియులై యెండ గాలివానల కోర్చి పర్ణాశనులై పన్నెండువేల దివ్యవత్సరంబులు తపంబుసల్పిన నే మెచ్చి మీయిచ్చవచ్చిన వరంబులడుగుమనిన మీరు నామాయంబాయని మోహంబున నాయీడుపుత్రులనడిగిన నట్లు బృశ్నిగర్భుండనగునర్భకుండనైతి వెండియు యదితికశ్యపుండన మీరెండవజన్మంబున వామనుండ నబుట్టితి నిపుడుమీమూడవజన్మంబున మీకుపుత్రుండనైతి నిక మీయందు నాకుజన్మంబు లేదు. నన్నిపుడునందుని మందయందు యశోదశయ్యంజేర్చి యామె శయ్యనున్న బాలికను దేవకిశయ్య నుంచుడు రేని మీకుకంసునివలనభయంబుగలుగదు.

(అని యొప్పటివలెకనులు మూసుకొనుచున్నాడు.)

(కావలివారు నిద్రచేసూగుచున్నారు.)

(శరసాల తాళంబులు వసుదేవునిసంకెళ్లు వూడినవి)

(బాలకృష్ణునడ్డముగ నెత్తుకొని)

వసు—వ. (తనలో) నేనిపుడుచప్పుడుగాకుండ నడుగులిడుచుపురిటిల్లువెడలి యమునదాటి నిద్రబోవుచున్న యశోదకయ్యను యీనల్లనయ్యానుపచి యామెకయ్యనున్న బాలికను మెల్లగ నెత్తుకొని వచ్చి దేవకిపక్కనునచువాడను.

(అని వెళ్ళుచున్నాడు.)

(మరలబాలిక నెత్తుకొని వసుదేవుడుప్రవేశించుచున్నాడు)

వసు—(తనలో) అహా యశోద కయ్యనున్న బాలికనుం దెచ్చితి దేవకిపక్కనునచువాడను.

(అనియీబాలికను దేవకిపక్కలోనునచినాడు.)

(బాలికయేడ్చుచున్నది. కరసాల తాళంబులు బిగిసినవి)

(కావలి యున్న భటులు నిద్రలేచుచు కనులునలుచుకొని తెరచి చూచుచున్నారు.)

భటు—(తనలో) అరే యిదేమి పాడునిద్ర. దేవకిపిల్లాడినదే తెలియనంత నిద్రపట్టెను త్వరలోవెళ్లి కంసరాజుగారితో చెప్పవలెను (అని) ఓ కంసమహారాజా! రావయ్యా దేవకిపిల్లాడినది. రావయ్యా ప్రసవించినది రావయ్యా

(అని పెద్దగాబిలచుచున్నాడు.)

(కంసుడుతలవిరియబోసుకొని ప్రవేశించుచున్నాడు)

కంసు— (కత్తిచేతబట్టుకొని దేవకింగాంచి)

తే. గీ॥ దేవకీశిశువును యిటుజెమ్ము వేగ
యేల పెంచుకొ నెను జాగేలనింక

బిడ్డ నెత్తుకనట్టిటు పిరికిమదిని
దిరిగినను విడతు నెబట్టి నరుకకేను

(అని శరసాలతాళంబులు తెరచి)

దేవకియాశ చేల శిశువును జెమ్ము

(అనినవిని దేవకి బాలిక నెత్తుకొని అటుయిటుదిరుగును)

దేవకి॥ దరువు కాంభోదిరాగం ఆది.

మన్నింపుమయ్యా దేవి అన్నా యాగ్రహనే గన్న కుమారుల మన్ని గొంటివియీ మగువనీకోడలిక ॥మన్ని॥ ఆడదానినిజంపుట కన్నా రాచ పాడిగాదయ్యనీ ప్రార్థనసేతుసిక ॥ మన్ని॥

వ. అన్నా నేనాపన్నురాలనై వేడెదనీచిన్నది నీకోడలుగాని నీయల్లుండుగాడు యష్టమగర్భంబున పురుషుండుద్భవించినగదా నినుకష్టపెట్టునని యాకాశవాణిపల్కినయది యాండదిని న్నేమిసేయును.

కంసు— కం. యెనిమిదవ గర్భమందున
వనితామణిగాని పురుషనరుడైనను నీ
కొను గల్గిన జంపుటనిజ
మని మున్నె దెల్పియుంటి యతివను యిహ్మా.

వ. నీవెన్ని సన్నుతులు జేసినను యీచిన్నిపాపను వధింపక మాన, జెమ్ము.

దేవకీ కంసుల దరువు—ఆనంద భైరవి—ఆది.

దేవకి—అన్నా నిన్నూ సన్నుతింతు
కంసు—॥దరువు॥ కన్నా నిచ్చి సన్నుతించు
దేవకి—॥దరువు॥ ఆదరింపు సదయ నీదయ

కంసు—॥దర్వు॥ సోదరిదీని విడుము విడువుము

దేవ—॥దర్వు॥ చిన్న పాపనుజంపగవల ॥దన్న॥

కంసు—॥దర్వు॥ చురియచేఖండించెదను బిరాననూ॥కన్నె నిచ్చి॥

దేవకి—॥దర్వు॥ యెన్నో విధములను వేడనింత కరుణరాదా దేవ॥

కంసు—॥దర్వు॥ యిన్ని విధములను వేడ నేలఫింతినొసగరాద

దేవకి—॥దర్వు॥ చెన్ను విూర నేని మీ చెల్లెలనుగద బూని॥అన్నా॥

కంసు—॥దర్వు॥ యెన్నగాను నేనునీ యన్ననుగద వె॥కన్నె॥

దేవకి—॥దర్వు॥ గణ్యతగాను పుత్రులగనుగొన నోచనైతిల

కంసు—॥దర్వు॥ గణ్యతజెడకుండగా గనకుండినబాగుండుగా

దేవకి—॥దర్వు॥ పుణ్యంబై నగాంచుమాపుత్రీదానము నేయుమా॥అన్నా

కంసు—॥దర్వు॥ పుణ్యంబేనుగాంచను పుత్రీదానము నేయను ॥కన్నె॥

దేవ-సీ. అన్నరో నామనవాలకింపుముయిది
కన్నులు దెరువని చిన్నికూన
పురిటిలోపలనల్ల కరుడుగట్టినముద్ద
పట్టనగందునీపాప నెన్న
మగవాడుబుట్టెర్గి తెగటాగ్చననుటకు
నాడదిని న్నే మిహాత మొనర్చు
నోముపుత్రుల కేనునోచనైతినిగదా
పుత్రినై ననొసంగిపుణ్యమొందు

తే గీ॥ పసిదిగి న్నే మిపగగొనిబట్టిజంపు
సోదరికివస్త్రములనిచ్చియాదలించు
మంచిమర్యాదపోనాడిమగునదునుమ
తగునె చదలాడుమాటలమిగు॥నమ్మ॥

4522 dt 14.11.

వ. అన్నా సోదరి మొరాలించి యీ బాలికను రక్షింపుము

కంసు— కం॥ అతివాయతులిలేముగనిటు
ప్రతిమాలినగానివిడచి పోరుదు నెనా
బ్రతుకునకుసుఖముగోరక
సుతనడచక విడువ మనుట సోదరిగుణమో॥

వ. నిన్ను తెగటార్చ కపడచిన దానంగదా యిన్నివాపోవుచున్న దానవు అక్కలికినక్కనం జేర్చుకొని టక్కరిమొక్కులిడిన విడచువాడనే బాలికనుం దెగవేసెదనిమ్ము

(అనిపయికిఘుముక బోవుచున్నాడు)

(దేవకితప్పించుకొనుచున్నది)

దేవకి॥ దర్వు = కల్యాణి = రూపకము

నిన్ను వేడుచున్న దాన అన్నా నన్ను బ్రోవు బ్రోవుమీ వన్నెకాంగ నీదుకీర్తి పన్నుతింతుగనగపూర్తి చెన్నుమీరపుణ్యమూర్తి వి ॥విన్న॥

కంసు = దర్వు

పుణ్యామూర్తి వనుచునన్ను బొగడినాను నేనువిడువ నాణ్యముకే మయ్యుగాని నడగి నేనిత్తుగాని కన్నె నుద్రుంచకనుమాన ॥పుణ్యా॥

దేవకి—అన్నా యీచిన్నగూనం దెగటార్చిన మగతనంబునకు యశంబు గల్గునే నీతోడంబుట్టుపు ప్రార్థనంబింతయిన నాలింపవలదా నన్నాలింపబెట్టుటమేలే సోదరిదుఃఖించిన నీకుసౌఖ్యంబుచేకూరునే గానయీ బాలికనువిడిచిపొమ్ము

కంసు— వ. బాలికనువిడువుమని జాలంబు సేయుచున్నదానవు పుట్టినదట నిమగిట్టజేయని కోపంబయెగాదా యిది? నీకెంతచింత

పొందినను బాలికను వధింపమానను

(అని కోపముతోఁ కత్తి ఝుళిపించి)

దర్వు = నాదనధ్వని = ఆది.

తటుకున శిశువును బిమ్మటు దేవకి తడవేల నుతుత్తునియలు జేసెద
పాటపాటకన్నుల జలములు రాల్చిన బాలిగొనక నువిడువను నా చేతికి ॥తటు

(అని దేవకి చేతనున్న బాలికను వడవేసి తీసుకొని పై కెగరవేసి కత్తి చాచిన నాబాల నభోమార్గంబున నిలచి కంసునింగని)

యోగ—కం॥ పాపుడ దేవకిబిడ్డల
రూపణచితివింక నిన్ను రూపణ చెడుయా
పాపకు వృద్ధిఁ గాంచుచు
చూపరి వైయున్న వాడు శుభకరలీలన్.

వ. ఓరి దుష్టమానసా! కంసా! మానవహింసా! దేవకిబిడ్డల జంపితి వింతటైన శాంతి వహింపక మిట్టిపడుచు నన్ను ద్రుంచ నెంచితివి మంచిది నిను ద్రుంచెడువాడు నాకోడంబుట్టి వృద్ధి బొందుచున్నాడు కారా దురాత్మా!

(అని యోగమాయ యదృశ్యమైనది)

(కంసుడు నివ్వెరపడి దేవకీవసుదేవులంగని శాంతవచనంబుల)

కంస=దర్వు=బేగడ=ఆది.

పాపుడను శోప్రదను బాలఘాతకుడ బంధువిరక్షుడ ॥పా॥ పాపం బనక మీ పాపలజంపితి బయలిసల్కులను మదినమ్మి నే ॥పా॥ క్రూరుడను సాధులారనా నేరములెన్నక భూరి దయగనుడీ ॥పా॥

వ. నాకొఱకై ప్రాణి నాకొఱకై కర్మంబు ద్రివ్వాచుండుగాని నేను మిమ్ము పెట్టిన కష్టంబులు మనంబునునుంచక క్షమింపవలయును.

(అని దేవకీవసుదేవుల పాదములుబట్టి సంకెలలువదలి వెళ్లుచున్నాడు)

(దేవకీవసుదేవులు నిజనివాసములకు వెళ్లుచున్నారు)

[భటులందరు వెళ్లుచున్నారు]

గద్య.

ఇది శ్రీహరి చరణారవింద మకరంద బిందాస్వాద
నేందిందిరాయమాన మానసుండును కమ్మనంశ
పయఃపారావార రాకాసుధాకర వాగినేని
క్రిష్ణమ్మసోదరీతనూభవుండునగు వెంకట
కవీంద్రప్రణీతంబయిన శ్రీకృష్ణ
లీలానాటకమునందలి
ప్రథమాంకము
సంపూర్ణము.

శ్రీకృష్ణలీలా నాటకము.

ద్వితీయాంకము.

రంగము.

యశోద మందిరము.

గోపికలు నల్వురు ప్రవేశించుచున్నారు.

గోపికలుతమలో=దర్వు=మేచక కళ్యాణి=ఆది.

రారె రారె రమామణులార వేగ ॥రారె॥ వారిజాక్షి వనరుహ పాణి వనితామణి ఘనవేణి తరుణి ॥రారె॥

ఆ. వె. కైరవాక్షులార నీరజ ముఖులార
కాంతలార మందగమనలార
మా యశోదవారి బాలుని గనసట
గాంచివత్తి మిందు గదలిరారె

(అని నడచుచున్నారు)

[వుయ్యాలలో కృష్ణుడు యశోద ప్రవేశించుచున్నారు.]

గోపికలు (కృష్ణుం గని)

వనరుహపాణి—వారిజాక్షీ! యెంత సుందరుడమ్మా!

వారి—అవును అల వసంత జయంతులను రూపవంతులను జేసినయది యీ భాసురాంగుడే గాబోలు బాలా జోలపాడుము.

దర్బా=మారువ=ఆది.

జోజో పూర్ణేందువదన నందనందన ॥జో॥ రాజీవనేత్రా రాజితగాత్ర పూజితపవిత్రా పుణ్యచరిత్ర ॥జో॥ హాసా విలాసా యా స్వప్రకాశ భానురమణిభూషా భక్తసుపోష ॥ జోజో॥ జోజో శ్రీకృష్ణ శుభకరకరపద జోయిజోదనుత సుజనావనఘన ॥జోజో॥

లాలిపాట. నవరోజు = ఆట

లాలినందకుమార లాలిసుకుమార లాలిలీలశరీరలాలి నగధీరా లాలి॥సామగానవినోద సజ్జనానంద మామీాదదయగను మాధవముకుందా ॥లాలి॥ జగములు నీవభూజాతముల్ నీవా సగుణనిర్గుణా వేదసారంబునీవా ॥లాలి॥ సురపీంద్ర పాలసన్నుతజనవిశేషా సకలంబుగావనీస్వాధీనమాయ॥లాలి॥

వనరుహ—వ. యిదో కృష్ణాగిలకపంసుయానుకొనుము.

వారిజా—యిదో చిన్నికృష్ణా నిమ్మపండు దినుము.

(అనియశోదంగని)

నీయదృష్ట వశంబున నిట్టిపట్టిబుట్టినవాడు బాలునకు దృష్టివచ్చు
నేమో లోపలకుంగొనిపొమ్మ యశోదా!

యశో— అలాగే

(అనినవిని గోపికలు వెళ్ళుచున్నారు)

తెరలో ధ్వని

ఓపూతన నీవతిశృంగార నాతి రూపంబునజని పల్లెలపట్టణంబులం

గల బాలకులను బంపిరమ్మా విపతుచంబులతో జనుము యాలాగే సేయు దానను.

(అని పూతన ప్రవేశించుచున్నది.)

(యశోద తనలో)

తే॥ గీ॥ నీలముల గొప్పు మెరుగొప్పు నెరుల గొప్పు
మత్తగజకుంభముల బోలు మదపుచనులు
సారసపుటీవిచంగావి సన్నమోవి
గలిగినదియు నున్నదా కాంతయవరో.

యశో— న. మీది యేవూరు కాంతా?

పూత—మాది దాక్షిణాది హరిద్వారంబువరకు వెళ్లవలయుననివచ్చుచున్నదానను యీబాలుండెవ్వాడు ముద్దులమూట గట్టుచున్నవాడు.

యశో—యీబాలుండు మాబాలుండు.

పూత—నాచనుబాలు కొంచెమిచ్చెదను.

(అని యెత్తుకొనబోవుచున్నది.)

యశో—అహా క్రొత్తజేసి యేడ్చును యంటకము.

పూత—మేముమాత్రము పిల్లలనుగని పెంచేవారముగామా ? కొంచె మెత్తుకొని పాలిచ్చిదించెదను.

(అని నిద్రబోవుచున్న మాదిరిగనుయూసిన)

(కృష్ణు నెత్తుకొనుచున్నది)

(చేతితో జట్టి లేపుచుచన్నొసంగి)

దర్వు = శంకరాభరణము = రూప.

బాలకా మేలుకో చనుబాలుద్రావి మేలుచవిగనుగొను ||బా||
కేలూ గ్రుక్కెడుచాలు నాదనుపాలు గ్రోలుముయిక ||బా||

యశోద దర్వు.

మానినీమణిరో మావాడునీచను బానిముట్టకువిడు చానా ని
దుర బోసి నీవిప్పుడు వానిలేపకుమిటు || మాని ||

పూతన—దర్వు

మానవలోచనిరో నీసూనుడిదె బూనిచనుబట్టెదు వీనికొరకు
శానాదూరము నేనువచ్చితినిటు ||మీన||

(అనికృష్ణుంగని)

పూత— బాలకా యబ్బాయి నాముచ్చటదీర గ్రుక్కెడు చనుబాలు
ద్రావుము నీచెలువంబు గన్గొనను నామనోసఫలంబౌను బాగా
గుడువుము.

(అనినకృష్ణుండాకచేతనొకచన్ను నొకచన్నునోటంబట్టిబీల్చుచున్నాడు)
(పూతనసొరుగుచు బాలునుద్దేశించి)

పూత-సీ॥ కొట్టిగిల్లినపోరు బెట్టిముట్టరుగాని
ఈలాగుబట్టువా రెందుగలరు
చన్నునందినకొంత మిన్నకుందురుగాని
యీలాగులాగువా రెందుగలరు
యన్యకాంతలకుచం బంటియుంటరుగాని
యీలాగువిడనివా రెందుగలరు

ఱొక గ్రుక్కపాలెయిం దక గ్రక్కుదురుగాని
యీలాగుగుడుచువా రెందుగలరు

ఆ॥ గీ॥ ఘట్టిగనుపంటబట్టిలాగడముగాని
విడువకనురక్తమాంసంబు గుడిచిచన్గ
వలనుతిత్తులజేసిన బలిమిబూన
గందుబెబ్బులిగానిబా లుండుగాడు.

వ. అయ్యో యేమిది నీడుపీల్చి పిప్పిచేయుచున్నాడే యేబాలుండైన నాచనువిషంబంటిన మాత్రమున నావలించినీల్గెదరు యీతండు బాలుండనుటకు వీలులేదు.

తే॥గీ॥ మూతికొంచెముగానియీ మూర్ఖబాలు
నెన్నకీర్తియువిస్తార మన్నయట్లు
చెరకురసమునునడవేయు కరణినాదు
చనులవిషమెల్లద్రావిన జావడయ్యె.

దర్వు మోహనరాగం రూపకం

అయ్యో నాయీడి యేమి యన్యాయమోగాని దయ్యమునకాసీశు దట్టించిచనులాగు ॥అయ్యో॥ కంసునిమాటలుఘట్టిగనమ్మినే హింసనొందుటకిపు డిటకేలవచ్చితి ॥అయ్యో॥ నెత్తురెల్లనుబీకె నిప్పారముగజేసెమొత్తుకొనినరామ్మ మొనకొంచ మెడబాయె ॥అయ్యో॥

(అనిపొరుగుచు)

ఉ. లోకములోనిబాలురటు లోకువగాకనుబెట్టిదంబుగన్
చేకొనినాగుచన్గొదమ సింగపుపిల్లమదేభరక్తముల్
యీకొనిపీల్చుచందమున నాతురతన్బిగబట్టిమోటుగా
బీకెనురక్తమాంసములు బీదరికంబునుజెందెడప్పిటన్

వచనం. పట్టినపట్టు ముంగ్లగు త్రివతెవిడువజాలకనయ్యోయో! శిల్లో డు పేలాలుగాను. నాపీచమడచెను. దేవుడో! అయ్యయో! యిదేమిపిల్ల వాడు. పీల్చిపిప్పిచేయుచున్నాడు నారొమ్ముపోయెనయ్యో! వడవేళిగుంజు తావేమిరా? నీదుంపతెగ. కంసునిమాటలువిని మోసపోతినయ్యో! వీకినా విడువడేమి? పిల్లవాడు గాడు పెద్దయ్యామయ్యో! చూడడానికిచుంచెలుక గోడలుత్రవ్వను పందికొక్కు యన్నట్లు నన్నిట్లుపీకు చున్నాడయ్యో! పడిపోతినయ్యో!

(అనిపూతనపడిపోయినది)

(దానిపైనెక్కికృష్ణుడుదిరుగుచున్నవాడు)

(యశోదాదిగోపికలుహాశ్చర్యపడుచు)

సీ॥ తాళభూరుహాములు బోలుశిరోజముల్
నగగృహాకారంబు నాశికంబు
నాపబండలచాలు గూపుగంతంబులు
యొండిపోయినచెర్వు నెనయుకడుపు
మట్టిగోలినగొయ్యి పగాదిరెన్నగనాభి
దిబ్బలకుసమంబు గబ్బిచనులు
చీకటినూతులగా చెవులురక్కశిమేను
డట్రోక్కసుదీర్ఘంబు చాచిబడగ

తే. గీ॥ కొండలదరెను దిక్కులు కూతలిడిరె
ధరణికంపించెనబ్ధులు తల్లడిల్లె
రిక్కలిలరాలెపగటిన నక్కలరచె
నాహాయంతటియాశ్చర్య మయ్యెజూడ

(అనికృష్ణునింగని)

యశో—దర్బా శహాన ఆది.

బాలకృష్ణరారా అహా చిన్ని ముద్దుకృష్ణ రాగ నేలంగూలిన దానిపై దిరుగ నేలతనయరార అహా చిన్ని॥ముద్దు॥ జన్నా నగిన దానవినిగని యెంత ఘుడిసితివో రార ॥అహా చిన్ని॥ బాల॥ దృష్టితగులునేమో నవ్వారిలో దివ్యసుందర రార॥అహా చిన్ని॥బాల

హే కృష్ణా నీపదంబుల పద్మనాభవుండును, యూరువుల గంధవహుండును గర్భంబున హయాననుండును మనంబున కేశవుండును కంఠంబున భానుండును వదనంబున త్రివిక్రముండును పార్శ్వంబుల ధనుర్ధరుండయిన మధువైరియు అసిధరుండగు జనార్దనుండును మీదను పేంద్రుండును క్రిందగరుడుండును అంతట హలధరుండగు పురుషుండును గాతురు నడచు వేళ వైకుంఠవాసుండును యాసీనసమయంబున శ్రీనాథుండును ప్రాపుకాలంబున సర్వభక్షకుండగు యజ్ఞభుజుండు నేమరకుండు దూరు నిన్ను దలంచిన దుస్వప్న వృద్ధబాల గ్రహంబులును కూష్మాండ ఢాకినీ శాకినీ మోహినీ భూతప్రేత యక్షరాక్షస పిశాచాదులు నశించును యున్మాదంబు నపస్మారకంబులు నీకుంగలుగకుండెడు గాత.

(అనికృష్ణుని నెత్తుకొని చున్నది.)

[పూతనకళేబరము గొల్లలు మోదుకొనిపోవుచున్నారు]

(కృష్ణునిదించి యశోద లోపలికిపోవుచున్నది)

(ఒకమాయశకటము ప్రవేశించ దానిదన్ని విరుగగొట్టి కృష్ణుండాడుకొనుచున్నాడు)

యశోద(ప్రవేశించిచూచిపసింగని.)

దరువు.

ఆహా యేమీ యాశ్చర్యము శ్రీహరి కేమక యీ చిత్ర మే మొ గన్న నాహా॥ ప్రకటితముగ యీ బండి గడ్డిరును వికటముగా బడి శకలములయ్యేను ॥ఆహా॥

[ఒకగోపాలుడు ప్రవేశించియశోదం గని]

గోపా—అమ్మా యశోదా నీవు యింటిలో పలికిం జనినతరి శ్రీకృష్ణుడు డొక్క తన్నుతన్ని నబండి యున్ని శకలములయినది.

యశో—ఛీ బాలులార యిది యేటిమాటనమ్మదగదు.

గోపా—లేదమ్మా నిశ్చయముగ మేము జూచితిమి మిన్ను కెగసి మన కృష్ణుండే తన్నినాడమ్మా

యశో—ఆ వే, బాలుడెక్కడిట్టి బండియెక్కడమిన్ను
కెగసితన్ను టేడ యేడ కేడ
గొల్లవారి వెర్రి పిల్లమాటలే
గానినమ్మ తగునె కల్లమాట.

[అని కృష్ణునింగని]

యశోద దరువు దేసగాంధారి ఆది,

కడువడి రావన్న గన్న చిన్నన్నా బంగలితివన్నా బాలు ద్రావుమన్నా ॥కడు॥ యేడుపు మానుమన్నా యేలర నాయన్నా పుడమిలోని కుసరి బోల రవ్వర న్నా ॥కడు

(అనికొంటుకునితొడలపైనిడుకొని క్రిందదిగిచి.)

యశో—తే॥గీ॥ తొడలపై కొంటుకొనిడుకొన కడు బరంబ
దోచెనీతడు ధారుణీ కోమలాంగ కు

బుట్టిపట్టిమహాఘనపురుషుఁడౌను
గోకియాండినయీవింత గిలజ్జబాడ.

(సుడిగాలికృష్ణునెత్తుకొనిపోవుచున్నది.)

యశో—దర్వ్యా—సులయమౌగ్నతము—చాపు.

సుడిగాలినిను వడిగొనిపోవ చూడఁబడితివో కొడుకా యేమందు॥ సుడి॥ యిప్పు డిచ్చటుండి యెటకేగితివో తప్పటడుగులిడుచు తన యారాధ్యైతి ॥సుడి

[తృణావర్తుఁడసురాత్మ సిసి మెకబిగించిజంపి]

[యాడుకొనుచున్నకృష్ణునొకగోపి, దెచ్చియశోదకిచ్చుచున్నది]

యశో—అమ్మా బాలుందెచ్చటనుండెను

గోపి—వీధిలోనాడుకొనుచున్న దెచ్చియిచ్చితి.

యశో—[కృష్ణునింగని] అహా ముందుజన్మంబున నేతపంబొనర్చితి మొ యేసత్యంబుబల్కితి మొ మరల నీవునాకులభించితివి నందనాయి దరో మాకానందము

[అని శ్రీకృష్ణునిముద్దిడిదించుచున్నది.]

[నందుడు బలరాముడు గర్గముని ప్రవేశించుచున్నారు.]

నందు—గర్గమునీంద్రా నమస్కారము మహాత్ములువూరికె రారుగదా నేడు మాపుణ్యఫలంబుమంచిది. గూర్చుండి యీబాలులకు నామకరణముసేయుడు.

గర్గ—నందా యీబాలుండు మహాబలుండుగాన యితనిపేరుబలరాముండు యీబాలుండు కృష్ణవర్ణుండుగాన యితనిపేరుకృష్ణుండు

నీవుమహాధన్యుండవు గాన నీకునేకులభించెను. నేనుసంధ్యావంద నమునకు వెళ్ళవలయును. (అనివెళ్ళుచున్నాడు.)

(బలరామునింజూచి)

కృష్ణు=దర్వు=కల్యాణి=ఆది.

బంతులాడరారా బలరామచంద్రా ధీర బంతులాడుదాముర గంతులేయుదాముర వింతసేయుదాముర వీధికేగుదాముర ।బంతు।

బలరాముని=దర్వు

గారాబుతమ్ముడ గాలిపటముపిసినం ధాకముగట్టిపైగ భూమి హామొక్కవేగ,

బల—తమ్ముడా నేనుభాలుద్రాపినచ్చెదను నీవుయిచ్చటనే యుండుము

(అనివెళ్ళుచున్నాడు)

(యశోదవెళ్ళుచున్నది నందుడువెళ్ళుచున్నాడు).

గోపికలు ప్రవేశించుచున్నారు

గోపికలు (తమలోదాము) దర్వు=శహాన=ఆది

దధిమధింపరారె వో మధురవాణి నుదతీమదవతి వేగ ।దధి॥ ఘన వేణి సైకతశ్రోణి మనగోపాలుడు దినగామిగిలిన ।దధి॥

వ. కృష్ణుండెడవచ్చునో తూర్పు తెలుపెక్కుచున్నయది. త్వర గారాండు.

(అనియొకగోపిక పెరుగుచిల్కుచున్నది)

కృష్ణ—(పెరుగుతరచువానింగని) ఓ వన్నెలాడి కొంచము వెన్న బెట్టి దవా?

మధుర—యింకా వెన్న బడలేదు యిప్పుడె వెంచేసెటిరా యువలపొంను

కృష్ణ—నేనుపోను

మధుర—యేదేమి

కృష్ణ—దర్వు.

వెన్న బెట్టువా నీ నన్ను నిత్తువా కన్నె చిన్ని వన్నెలాడి నన్ను నె త్తుకొన్నమాన ॥వెన్న॥ కొమ్మనిమ్మపండ్లబోలు రొమ్ము యున్న యెమ్మె లాడి ॥వెన్న॥

మధుర—అయ్యో యెంతలావు మాట అంటివి

కృష్ణ—యేదీ కొలత వేయుము

సుదతి—అయ్యో యీవలమావారుజూచెదరు పయికి వచ్చెదవేమి

కృష్ణ—మీ వారు చూస్తే నాకుభయమా యేమి

వారిజా—అయ్యో నా రవికె చించబోకుము మా యమ్మతిట్టును కృష్ణా

కృష్ణ—మా యమ్మదిట్టను.

మధుర—అయ్యో మీనాక్షి చూడవె నామీద కేలావచ్చుచున్న వాడో

మీనా—కన్వము బట్టబోకుము గదలి కడవబోను కృష్ణా

కృష్ణ—బట్టనుగాని నామాట వింటువా

మీనా—యేమది

కృష్ణ—తే॥గీ॥ చక్కరకుగల్గుయువ్వను సమయజేసి
తేనెప్రల్లదనంబు దీసి వేశి

యమృతమునకున్న చేదును యడచివేళ
తియ్యదనమిచ్చునీమోవి నియ్యవేమె

మీనా—యమితో గూడికున్న మోవిరుచియగునా

కృష్ణ—సహస్రార కమల రసంబుతో గూడినయది రుచిగాక పోవుట కేమి

వారిజాక్షి—వ. గొల్లవారియందమేమి చూచివచ్చెదవు.

కృష్ణ—నేను మాత్రము గొల్లవాడను గదా

సీ. తమ్మిరేకుల రంగు దనరు చేతులబట్టి
కవ్వంబు ద్రాడుచే గదలద్రిప్ప
నెమలిపింఛమునకు సమమైన పెన్నెరుల్
బంధంబు మెడలపై బలసితిరుగ
గజకుంభములసాటి ఘట్టిపాలకు మేటి
జంటపాలిండ్లు నొండొంటి నొరుయ
పన్నంబుదాన నేనున్న నగ్గాదసంచు
పిరికినై పయ్యెద చెరగుజార
తే గీ. కాంతిమణిమయహారముల్ గన్పడంగ
మీవిలాసముమీసొంపు మిన్నసంగు
మీయొయ్యారముమీయంద మీతనూష
చూచినమనసోర్చునే సుదతులార॥

అదియునుంగాక

తే గీ॥ గాళ్ళతో నెదురాని పోరాటమాడు
పట్టువగువృటలు చెండ్లపై వాదమూ
పసిడిగుబ్బలనిరసించు మిసిమిగులుకు
తిరుకుపాలిండ్లకింత ముద్దిన్వరాదె.

(అనిచనుగిల్లబోవుచున్నాడు తప్పించుకొనిగోపిక)

వారిజ=దరు=శంకరాభరణము=ఆది.

ననుచనుజీరకురా నందకుమార నగచనువుగనీ వద్దమురాకురా వినిచేబారా బాలకృష్ణసామి ॥నను॥ చోరుడ వనినిమజాదుచుంటివిం ద్వేజారుడవైతివి చాలు చాలునిక ॥నను॥

కృష్ణు—క॥ జీరేదేనీచన్నులు
గోరేదేనీదుపొందు కోరికదీరగ
జేరేదేసిసజ్జకు
దూరేదేనీదుయిల్లు తొందరపడకే.

వ. మాపటికినీపని

వాని—మేముతల్పులు వేసుకొందుము

కృష్ణు—తాళపుచేతులు చెప్పెదను

(అనికృష్ణుండాగోడమీదనుమ్మివేయుచున్నాడు.)

కమలాక్షి—అయ్యోకృష్ణా మావేల్పులగోడమీద నుమ్మివేసెదవేల

కృష్ణు—క॥ యిలలోపలజనులకుమది
దలచనుకేలోమ్రొచ్చిసాగి దండముబెట్టగ
గలనావాకంటనువే
ల్పులుగోడనునుమ్మివేతు పూజోణిదగగ

(అని మరల నుమ్మివేయుచున్నాడు)

కమలాక్షి=దరు=మోహనరాగం॥ఆది

పోరాయిదిమేరా నగ ధీరాయీరా పేరాసుకు మారా దుడుకేరా ఇది చోరాయీపను లేరా సాకెను సాకెకు ॥పోరా॥

కృష్ణ=దర్వు

కొమ్మా ముద్దుగుమ్మా గాగలిమ్మాయిటురమ్మా హో కొమ్మా లాడి నీదుగుల్కు రొమ్మునుంతలో నెబట్టిన చిట్టున ॥కొమ్మ॥

కమలాక్షి=దర్వు

ఓ రానగనగు నేరాసుందరశ క్రరాచనుగిల్లెద వేరా నందునికు మారాయశోదకు నేరాములు చెప్పెదు మురానవలుమునుచి చారసీన్య న్యాము॥పోరా॥

కమలాక్షి — తే గీ॥ దధిమథన పుచ నుండగ గదలనీయ
వదియొకటినన్ను జేసుట యదియొకటియు
వెన్న మెక్కుటయొకటిమా చిన్ని బాలి
కలనుగూడుటయొకటి తప్పులుగఫెంగ॥

దర్వు=దర్బారు రాగం=ఏకం.

మేలవునురయీరాసము చాలురపోరసామి ॥మే॥ ఆలమందగా యుగోప బాలురతో నాడినటు నీలవేణులాతొ పొందు యేలనీకు బాలకృష్ణ ! మేల॥ చల్లచేయుచున్న మాతో సల్లాపములాడుచును మెల్లగనువ చ్చిచనుగిల్ల నీకు జెల్లదిది॥ మేల॥

(అనిసకృష్ణుండుకను సైగజేయుచున్నాడు)

మదనతి ఉత్పలమాల

ఎన్నడు నేర్చినాడవుర యీమటుమాయలువన్నె చిన్న కే
నెన్నడుగానసీపనుల నెవ్వరుసేతురు బాల్యమందు నే
గన్నులగోరిచన్నవల ఘట్టిగబట్టి హాయిల్ జెలంగ కే
పన్నలు జేసిబి ల్పెదవు చాటునకుంపరసంబులాడగా

దర్వు- కన్నడరాగం=రూపక

కనుసైగ జేయు మేరా నను ॥కను॥ మనసైన సైగ జేరా కనుమా
వి గంతగట్టకు సామినను॥కను

కృష్ణ దర్వు

అరునగా సభయనూ నీయంతుజూచెదనుగనుమా యిటుపరువ్వు
గాడువినుమా మదవతి॥నీవరు॥

మద—ననుబట్టరాకుము

కృష్ణ—కం॥ బట్టెదేనీ చెక్కిలి
బెట్టెదేనీకుముద్దు ప్రేమగ వ్రాలుక
జుట్టెదే నీజడకిటు
గట్టెదే నీకురంతు కాంతలొవినుమా

మీనా—అదేమాయ త్తవచ్చెను

కృష్ణ—మీరతు త్తవస్తే నిను మొత్తునునా కేమి

మీనా—వ. పల్లవాధరి యీపిల్లవాని చిల్లపనుల కోపంజాలము య
శోదకుం జెప్పి కృష్ణుని కట్టుజేయించుదాముఇరండి

(అనినవినికృష్ణుండు వెళ్ళుచున్నాడు)

(గోపికలునడచుచున్నారు యశోదకృష్ణు ప్రవేశించుచున్నారు)

[యశోదంగాంచి]

గోపికలు—యశోదాదేవిగారు మీకొమారుండు సేయుపనులకు వాజ్ఞ
గలవారేదా.

యశో—దేమిటని చేసెను ఇచ్చటయున్నవాడే